ప్రజాశక్తి

గురువారం 16 నవంబర్ 2023 5 విజయనగరం

జాతీయ పోటీలకు కస్పా స్కూలు విద్యార్థి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 1, 2, 3 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పెన్సింగ్ పోటీలలో కస్పా హైస్కూలుకు చెందిన పదో తరగతి విద్యార్థి ఆర్.లిఖిత కుమార్ కాంస్య పతకం సాధించి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. జాతీయ పోటీలు ఈనెల 20నుంచి 24 వరకు జమ్మూకాశ్మీరులో జరగనున్నాయి. లిఖిత్ కుమార్ పలు మార్లు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నాడు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శంకర్రావు, పాఠశాల సిబ్బంది, కోచ్ డివి చారి అభినందించారు.

ఆక్రమణల్లో పుణ్యగిరి గెడ్డ

- రెవెన్యూ అధికారులకు కాసులు
- హద్దులు నిర్ధారించేందుకు వెనుకాడుతున్న అధికారులు
- పంటలు ప్రశ్నార్థకమేనంటున్న రాజుల చెరువు ఆయకట్టు రైతులు
- ఆక్రమణలకు ప్రధాన సూత్రధారులు విఆర్ఒలే

ప్రజాశక్తి-శృంగవరపుకోట

పట్టణంలో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేసేస్తున్నారు. కబ్జాకు కాదేది అనర్హం అన్న చందంగా చెరువులు, వాగులు, వంకలు, బందలు, గెడ్డ పోరంబోకు భూములు ఇలా దేన్నీ వదలడం లేదు. తాజాగా బర్మా కాలనీ, శాలి వీధి, శ్రీనివాస కాలనీల గుండా ప్రవహించి ఆర్టీసీ డిపో వెనుకన ఉన్న సుమారు 300 ఎకరాల సాగు భూమికి నీరిందించే రాజుల చెరువులో కలిసే పుణ్యగిరి జీవ గెడ్డ ఆక్రమణలకు గురవుతోంది. ఇది రెవెన్యూ అధికారులకు కాసులు కురిపిస్తోంది. ఈ గెడ్డ ఆక్రమణలతో కొన్నిచోట్ల కుచించికి పోయింది. సాలివీధి సరిహద్దుల్లో గెడ్డ మలుపు తిరిగిన చోట్ల కొంతమేర చదును చేసి పునాదులను నిర్మించేశారు. వందేళ్ల క్రితం ఇది ప్రవహించే ప్రాంతాలలో వ్యవసాయం చేసేందుకు ఉపయోగపడగా, రజకులు ఈ గెడ్డలో బట్టలు ఉతుక్కుంటూ తమ వృత్తిని చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో భూముల విలువలకు రెక్కలు రావడంతో పుణ్యగిరి గెడ్డ ఆక్రమణలకు గురై నేడు కాలువలా మారిపోయింది. ఇందులో విఆర్ఒలు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.

నీటి వనరులను కాపాడండి

ఒక ప్రైవేటు ఆసుపత్రి నిర్మాణంతో పుణ్యగిరి గెడ్డ ఆక్రమణలు మొదలయ్యాయి. గెడ్డను ఆనుకొని ఉన్న భూములను జిరాయితీ భూములుగా పేర్కొంటూ గెడ్డ భూమిని ఆక్రమిస్తున్నారు. విఆర్ఒలు కబ్జాదారులకు సహకరిస్తున్నారు. రెవెన్యూ యంత్రాంగం చొరవ తీసుకొని హద్దులు నిర్ణయించకపోతే మున్ముందు పుణ్యగిరి గెడ్డ ఆనవాళ్లు కనుమరుగయ్యే అవకాశం ఉంది.

మద్దిల రమణ, సిపిఎం మండల కార్యదర్శి

గెడ్డను ఆక్రమించి వేసిన పునాదులు

తాతల కాలం నుంచి రజక వృత్తి చేస్తున్నాం

తాతల కాలం నుంచి గ్రామస్తుల బట్టలను ఈ పుణ్యగిరి గడ్డలో ఉతుక్కుంటూ జీవనం సాగిస్తున్నాం. గెడ్డలో ఉండే చెట్లను తొలగించి ఇరువైపుల నుంచి మట్టిని పోస్తు గెడ్డ విస్తీర్ణాన్ని తగ్గిస్తూ గెడ్డను కాలువలా చేస్తున్నారు. మట్టిని పోసి గెడ్డలో ఉన్న నందనూతులను, బట్టలు ఉతికే బల్లలను కొన్నింటిని కప్పేశారు. గెడ్డను ఆక్రమణల నుంచి కాపాడాలని రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. ఇటీవల కాలంలో ఆక్రమణదారులు పెట్రేగిపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నాం.

గంధవరపు సన్యాసిరావు, రజక వృత్తిదారుడు

ఆక్రమణలపై సర్వే చేస్తాం

పుణ్యగిరి గడ్డ ఆక్రమణలకు గురైనట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. సర్వేర్లను, విఆర్ఒలను పంపించి సర్వే చేస్తాం. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పుణ్యగిరి గెడ్డ ఆక్రమించినట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

తహశీల్దార్ శ్రీనివాసరావు శృంగవరపుకోట

'జగనన్నకు చెబుదాం'కు జనం కరువు

- అర్జీలు కోసం ఎదురు చూపులు
- అధికారులపై మండిపడ్డ జెసి అశోక్

ప్రజాశక్తి- బాడంగి

జగనన్నకు చెప్పినా సమస్యలు పరిష్కారం కావు అనుకున్నారో ఏమో... తమ సమస్యలపై వినతులు ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. అర్జీలు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి జిల్లా అధికారులకు ఎదురైంది. అర్జీదారులు రాకపోవడంతో చాలా సేపు అధికారులు ఎవరి సెల్‌ఫోన్లు వారు చూసుకుంటూ కాలయాపన చేయాల్సి వచ్చింది. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం 'జగనన్నకి చెబుదాం' కార్యక్ర మాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మయూర అశోక్, జెడ్‌పి సిఇఒ రాజకుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లా అధికారులు అందరినీ మండ లానికి తీసుకొచ్చి నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనాలు రాకపోవడంతో మండల అధికారులపై జాయింట్ కలెక్టర్ మండిపడ్డారు. ఎవరినో ఒకరిని అర్జీలతో పంపించాలని పదే పదే సెక్రటరీలకి, మండల అధికారులు చెప్పడంతో అప్పటికప్పుడు 30మందితో అర్జీలు దగ్గరుండి ఇప్పించారు. ఈ కార్యక్రమంపై గ్రామాల్లో ప్రచారం చేయడంలో లోపంతోనే అర్జీదారులు హాజరు కాలేదని అధికారులు సచివాలయ సిబ్బందిపై మండిపడ్డారు. వచ్చిన అర్జీలలో ఎక్కువగా తహశీల్దార్ ఆఫీస్ గురించే వచ్చాయని తహశీల్దార్ అజు రఫీ జూన్‌పై జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కువ అడంగల్ సమస్యలు, రీ సర్వే గురించి వున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆర్‌డిఒ సాయిశ్రీకి ఆదేశించారు. బాలయోగి గురుకుల పాఠశాలలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని సిబ్బంది తెలిపారు. పూడివలస గ్రీన్ అంబాసిడర్‌లకు జీతాలు అందడం లేదని వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రిలో భోజనాలు పెట్టె వాళ్లకి కూడా బిల్లులు అందడం లేదని చెప్పారు. గతంలో పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహ కులు కూడా బిల్లులు అందడం లేదని వినతి పత్రం అంది ంచారు. బాడంగిలో ఇంటంటి కుళాయిలు లేవని సర్పంచ్ రమేష్ అని చెప్పారు. తోటపల్లి కాలువ నుండి కోటిపల్లికి సాగు నీరు కావాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇంత మంది జిల్లా అధికారులు మండలానికి వచ్చి ఉంటే మండల అధికారులు ప్రజలకు తెలియజేయ డంలో విఫలమయ్యారన్నారు. ఏదో మొక్కు బడిగా మాత్రమే అర్జీలు వచ్చాయని, పూర్తి సంతృప్తి లేదని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం ప్రతి సోమవారం జిల్లాలో నిర్వహించే స్పందనకు రాకుండా మండల స్థాయిలోనే పరిష్కరించడమే లక్ష్యమన్నారు. మండ లానికి వస్తే ప్రోగ్రాం విజయవంతం అవ్వలేదని ఇంచార్జి ఎంపిడిఒ సూర్యనారాయణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు, డివిజన్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులు రాకపోవడంతో సెల్‌ఫోన్లు చూసుకుంటున్న అధికారులు

ఎట్టకేలకు రైతులకు కళాసీ ఛార్జీలు చెల్లింపు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎపి రైతు సంఘం పోరాటం ఫలితంగా ధాన్యం కొనుగోలు కలాసీ ఛార్జీలను పిఎసిఎస్‌ల ద్వారా పంపిణీ చేపట్టారు. ఇది రైతుల పోరాట విజయమని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు తెలిపారు. జిల్లాలో 2021-22 ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులు తమ ధాన్యం రవాణా, కళాసీ ఛార్జీలు పెట్టుకొని మిల్లుకు తరలించిన వారికి క్వింటాకు రూ.22ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. 80శాతం ఏడాది క్రితం విడుదల చేసినా సంబంధిత కొనుగోలు ఏజెన్సీలు రైతులకు చెల్లించ లేదు. దీంతో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం 6నెలలుగా పోరాడింది. దీంతో కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా కోపరేటివ్ బ్యాంకు అధికారుల ఆదేశాల మేరకు గంట్యాడ మండలం లక్కిడాం పిఎసిఎస్ కార్యదర్శి రామకృష్ణ బుడతనాపల్లి లో రైతు సంఘంజిల్లా కార్యదర్శి బి. రాంబాబు ద్వారా రైతులకు కళాసీ ఛార్జీలను చెల్లించారు.

బోధనలో సాధన అంతర్భాగం కావాలి

పరిశీలకులు ఉపేంద్ర రెడ్డి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బోధనలో సాధన అంతర్భాగంగా ఉండాలని ఎన్‌సిఇఆర్‌టి విశ్రాంత అధ్యాపకుడు ఎన్.ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నుంచి రెండు రోజులు పాటు మండల విద్యా శాఖ అధికారులకు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు రెండు రోజుల పాటు జరగనున్న శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయాల్సిందే మీరేనని అన్నారు. ముఖ్యంగా 6,7,8 తరగతి విద్యార్థులను చదివించడం, బోధనతో పాటు, ప్రాక్టికల్ పీరియడ్‌లు నిర్వహించాలన్నారు. హెచ్‌ఎం లు ఉపాధ్యాయుల పనితీరును మెరుగు పర్చడం ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు. రానున్న 4 నెలల్లో ఎల్‌ఐపిని ప్రణాళిక యుతంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ వాసుదేవరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విజయనగరం కోట : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు 'అవయవదానం దాని విశిష్టతలు'పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముందుగా పుస్తక ప్రదర్శనను ఇంచార్జ్ కార్యదర్శి బి.లక్ష్మీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పుస్తక పఠనం వలన విద్యార్థుల అవగాహన శక్తి పెరిగి వారి భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ పోటీల్లో బాబా మెట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురజాడ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. సహాయ గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు, రికార్డ్ అసిస్టెంట్ జి. పద్మావతి, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కుక్కల వేటపై మున్సిపల్ ఆర్‌డి విచారణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం కార్పొరేషన్ పరిధిలో జరిగిన కుక్కల స్కామ్ పై రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రీజనల్ డైరెక్టర్ నాగరాజు విచారణ జరిపారు. బుధవారం ఫిర్యాదుదారుడైన లోగిశ రామకృష్ణను విచారించారు. యానిమల్ బర్త్ కంట్రోల్ యాక్టు నిబంధనలు పాటించకుండా కుక్కలను చంపించిన మున్సిపల్ కమిషనర్, ఆరోగ్య శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇన్నర్ వీల్ క్లబ్‌కు మహిళా పార్కు నిర్వహణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని మహిళా పార్కు నిర్వహణ బాధ్యతను ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులతో కూడిన కమిటీకి అప్పగిస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడించారు. 17వ డివిజన్ ప్రకాశం పార్కును ఆరు నెలల క్రితం మహిళా పార్కుగా తీర్చిదిద్దిన విషయం తెలిసిందే. పార్కులో క్రీడా సామాగ్రి, వ్యాయామ పరికరాలతో పాటు ఈత కొలను కూడా ఏర్పాటు చేశారు. సాయంత్రం సమయాలలో ప్రొజెక్టర్‌తో వినోద కార్యక్రమాలు ప్రదర్శించే విధంగా వేదికను కూడా నిర్మించారు. కేవలం మహిళలకే ప్రవేశాన్ని కల్పిస్తూ పార్కును నిర్వహణను చేపట్టారు. ప్రతి బుధవారం పార్కునకు సెలవు ప్రకటించి నిర్వహణ చర్యలు చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పార్కును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్ తో పాటు కమిటీ సభ్యులతో పార్కును బుధవారం సందర్శించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూమహిళా పార్కునకు మరింత ఆదరణ పెరిగి ఎక్కువమంది వచ్చే విధంగా చూసేందుకు అవసరమైన నిర్వహణ బాధ్యతలను ఇన్నర్ వీల్ క్లబ్ మహిళ ప్రతినిధులకు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు ఉమా బాలాజీ, కమిటీ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ఇఇ దక్షిణామూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పార్కును పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

సచివాలయాల్లో డిస్‌ప్లే బోర్డులు

'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమాలు బుధవారం 7,15,17వ డివిజన్లలో జరిగాయి. డివిజన్లలోని లబ్ధిదారులకు ఎంత మేర ఏయే పథకాల ద్వారా అందిందో వివరించే డిస్ ప్లే బోర్డులను ఆయా సచివాలయాలలో ఆవిష్కరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలలో వైసిపి నగర అధ్యక్షులు ఆసపు వేణు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారు నాయుడు, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతతంలో ప్రజా రంజక పాలన సాగుతుందన్నారు. ప్రజల ముంగిటికే సచివాలయ వ్యవస్థ ద్వారా పతకాలు అందిస్తున్నారని తెలిపారు. జోనల్ ఇన్చార్జులు రెడ్డి గురుమూర్తి, బోడసింగి ఈశ్వరరావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు అల్లు చాణిక్య, ఆసపు సుజాత, పొంతపల్లి మాలతి, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీలో నియామకాలకు 18న జాబ్ మేళా

ప్రజాశక్తి-విజయనగరం

హైదరాబాద్‌లోని ప్రముఖఫార్మా కంపెనీ ఎంఎస్‌ఎన్ లేబొరేటరీస్ లిమిటెడ్‌లో ఉద్యోగాల భర్తీ కోసం విజయనగరంలోని ఆర్‌కె డిగ్రీ కళాశాలలో ఈనెల 18న శనివారం ఉదయం 10 గంటల నుండి ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఇంటర్ (ఎంపిసి, బైపిసి, ఫార్మా టెక్, ఎంఎల్‌టి (బ్రిడ్జి కోర్సు) 2022, 2023 సంవత్సరాలలో పాసైన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులు. వయసు 20ఏళ్లలోపు ఉండాలి. నెలకు వేతనం 11వేలు వరకు ఉంటుంది. సబ్సిడీ క్యాంటీన్, మొదటి రెండు సంవత్సారాలు సబ్సిడీపై హాస్టల్ వసతి ఉంటాయి. కంపెనీ నుండి ఉచిత ట్రాన్స్ పోర్ట్ సదుపాయం ఉంది. ఎంపికైన అభ్యర్థులకు కంపెనీవారి నిధులచే ప్రముఖ యూనివర్సిటీ నుంచి 3ఏళ్ల డిగ్రీ చదివించనున్నారు. వివరాలకు సెల్ నెంబరు 9182063878ను సంప్రదించవచ్చు.

పోలీసుస్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-చీపురుపల్లి

వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్‌పి ఎం.దీపిక బుధవారం చీపురుపల్లి పోలీసుస్టేషను, సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. స్టేషను ప్రాంగణం, ప్రాపర్టీ రూంను పరిశీలించి, స్టేషనులో రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది గ్రామ సందర్శనలు చేయాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, దర్యాప్తులో ఉన్న కేసుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, స్టేషనులో పెండింగ్ ప్రాపర్టీ డిస్పోజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ సమయంలో చీపురుపల్లి డిఎస్‌పి ఎఎస్ చక్రవర్తి, సిఐ హెచ్.ఉపేంద్ర, ఎస్ఐ సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి పలు క్రీడలకు ఎంపికలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రికెట్, త్రోబాల్, షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు ఈనెల 18,21,22 తేదీల్లో నిర్వహిస్తామని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎల్‌వి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. 18న క్రికెట్ అండర్ 14,-17 బాల బాలికల జిల్లా జట్టు ఎంపికలు భోగాపురం మండలం రావాడ జెడ్‌పి హైస్కూలు ఆవరణలోను, 21న త్రో బాల్ అండర్-14,17 బాల బాలికల జట్టు ఎంపిక నెల్లిమర్ల ఫుట్‌బాల్ మైదానంలోను, 22న షూటింగ్ బాల్ అండర్-17 బాల బాలికల ఎంపిక గుర్ల జెడ్‌పి హైస్కూలు ఆవరణలోను నిర్వహిస్తామని తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు.

17న వ్యవసాయ సలహా మండలి సమావేశం

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఈనెల 17న ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లో జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి విటి రామారావు తెలిపారు. జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. చెరకు ధర నిర్ణయం, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై చర్చిస్తామని తెలిపారు.

సుస్థిర అభివృద్ధిలో కీలకపాత్ర

డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ భావన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

భారతదేశ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, సుస్థిర అభివద్ధి లక్ష్య సాధనలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని డిసిఎంఎస్ ఛైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన పేర్కొన్నారు. బుధవారం డిసిఎంఎస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. తొలుత నెహ్రూచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం భావన మాట్లాడుతూ వారోత్సవాల స్ఫూర్తితో డిసిఎంఎస్ ను మరింత ప్రగతి పథంలోకి పయనింప చేయడానికి కృషి చేస్తామన్నారు. వారోత్సవాల స్ఫూర్తికి అనుగుణంగా విజయనగరం డిసిఎంఎస్‌లో రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీ తదితర అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా మరిన్ని సేవలు విస్తతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. లాభాల బాటలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అధ్యక్షులను ఈ సందర్భంగా సన్మానించారు. జిల్లా కోపరేటివ్ అధికారి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో లాభాల బాటలో పయనిస్తున్న డిసిఎంఎస్ లలో విజయనగరం ఉండడం హర్షనీయమన్నారు. డిసిఎంఎస్ అభివద్ధికి కారకులైన డైరెక్టర్లు సన్యాసినాయుడు, బంగారు నాయుడు, శ్రీకాంత్ తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో డిసిఎఒ అప్పలనాయుడు, వైసిపి యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జి అవనాపు విక్రమ్, చీపురుపల్లి వైసిపి మండల అధ్యక్షులు ఇప్పిలి అనంత్, డిసిఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ సాయికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ భావన తదితరులు

ఉపాధ్యాయుడికి పెన్షన్

సామాజిక తనిఖీ ప్రజా వేదికలో బట్టబయలు

ప్రజాశక్తి-తెర్లాం

1998 డిఎస్‌సి ద్వారా ఇటీవల ఉద్యోగం పొందిన ఉపాధ్యాయుడు వికలాంగ పెన్షన్ పొందుతున్నట్లు సామాజిక తనిఖీలో వెల్లడైంది. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నీలిమ ఆధ్వర్యంలో జరిగింది. ప్రజా వేదికలో చేపట్టిన ఆడిట్ నివేదికను ఎస్ ఆర్ పి అచ్యుత రావు చదివి వినిపించారు. మండలంలో1168 పనులు కు గాను 16 కోట్ల 79 లక్షల 5 వేల 367 రూపాయలు పనులకు ఆడిట్ జరిగిందని ఆయన తెలిపారు. నందబలగ గ్రామానికి చెందిన పెదిరెడ్ల రామారావు ఇటీవల 98 డిఎస్‌సి ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారని, అయితే ఆయన వికలాంగుడు కావడంతో పింఛను అందుతోందని తెలిపారు. ఆయనకు ఉద్యోగం వచ్చినా ఇంకా పెన్షన్ కొనసాగుతున్నట్లు ఇటీవల జరిగిన ఉపాధి పనులు తనిఖీలలో వెల్లడైనట్లు తెలిపారు. సామాజిక తనిఖీలలో గంగన్నపాడు, నందబలగలో మస్తర్లలో వేలిముద్రలు లేకుండా పేమెంట్ ఇవ్వకూడదని, రెవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు లేకుండా బిల్లులు చెల్లించారని గుర్తించారు. కార్యక్రమంలో ఎపిడి శారదా దేవి, అంబుడ్స్ మాన్ అన్నపూర్ణమ్మ, ఎపిఒ కె.సుశీల, ఎస్ఆర్‌పి అచ్యుత రావు, డిఆర్‌పిలు, సంబంధిత అధికారులు పిఆర్ ఎఇ రాజశేఖర్ పాల్గొన్నారు.

నివేదిక వివరిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది

క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో జెఎన్‌టియు విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్థానిక జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం గురజాడ విజయనగరం కళాశాల విద్యార్థులు బహుళ జాతి సంస్థల్లో ఉన్నతమైన కొలువులు సాధించారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి తాజాగా జరిగిన క్యాంపస్‌లో జరిగిన ఇంటర్వ్యూలో 27 మంది విద్యార్థులు మంచి వేతనంతో కొలువులు పొందారు. బహుళజాతి సంస్థల్లో ఒకటైన ఎల్‌అండ్‌టి సంస్థ జరిపిన ఇంటర్వ్యూలో ఇంజినీరింగ్ నుండి 22 మంది, సివిల్ ఇంజనీరింగ్ నుంచి నలుగురు రూ.6.25లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. మోషశిప్ టెక్నాలజీస్ అనే సంస్థలో ఇసిఇకి చెందిన విద్యార్థి రూ.6లక్షల వార్షిక వేతనంతో మొత్తంగా 27మంది ఉద్యోగ అవకాశాలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జెఎన్‌టియు జివి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ముందుగా ఎంపికైన విద్యార్థులకు అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన స్థానాలును చేరుకొని మంచి ప్యాకేజీతో స్థిరపడాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో జెఎన్‌టియుజివి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీకుమార్ వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాథ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ టిఎస్‌ఎన్ మూర్తి, పలు డిపార్టుమెంట్ హెడ్‌లు సి.నీలిమాదేవి, కె.శ్రీనివాస ప్రసాద్, బి.నలిని పాల్గొన్నారు.

వైద్య శిబిరం పరిశీలన

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోనూ, బొడ్డువారి జంక్షన్ లోనూ జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల పై ఆరా తీశారు. అనంతరం మేయరు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేసేందుకు కూడా రిఫరల్ చేసినట్లు తెలిపారు. నేత్ర పరీక్షలు కూడా చేసి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తుందన్నారు. కార్పొరేటర్ కంటుభుక్త తవిటి రాజు, సుధీర్, అయ్యప్ప, భాషా తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి కోలగట్ల అభినందన

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో రజిత పతకాన్ని సాధించిన కార్తీక్‌ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభినందించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కడపలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో ముడిదాంలోని ఇన్‌స్పైరో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కార్తీక్ రజిత పతకాన్ని సాధించాడు. క్రీడారంగంలో నగర ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలని కోలగట్ల అన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన ఒడిశా బృందం

ప్రజాశక్తి-బొండపల్లి

జిల్లాలో ప్రకృతి వ్యవసాయం జరుగుతున్న గ్రామాల్లో ఒడిశా రాష్ట్రం నుండి ఆదర్శ రైతులు, అధికారుల బృందం పర్యటించింది. బొండపల్లి మండలం జిపి అగ్రహారంలో ఈ బృందం సభ్యులు పర్యటించారు. ఆదర్శ రైతులు ఎటిఎం మోడల్స్ దేశవాళీ వరి రకాలు, మహిళా సంఘాలు సామూహికంగా చేస్తున్న కషాయాల తయారీని పరిశీలించారు. కార్యక్రమంలో డిపిఎంయు టీం మెరిసి సులోచన, నీలిమ, రమేష్, సూర్యారావు, దేవుపల్లి యూనిట్ సిబ్బంది, రైతులు రైతులు, డిపిఎం ఆనందరావు పాల్గొన్నారు.

ఒంటి కాలితో సైకిల్‌యాత్ర

ప్రజాశక్తి-విజయనగరంకోట

రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోవాలని ఒంటికాలిపై రాష్ట్రవ్యాప్తంగా సైకియాత్ర చేస్తున్న ఏలూరు జిల్లా కైకలూరుకు చెందిన పోతుల రాఘవేంద్ర బుధవారం విజయనగరం చేరుకున్నాడు. అశోక్‌బంగ్లాకు చేరుకున్న అతడు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజును కలిశారు. ఈనెల 7న కైకలూరు హరిజనవాడ రోడ్డు నుంచి యాత్రకు బయలుదేరినట్లు తెలిపాడు. సైకిల్‌కు తెలుగుదేశం, జనసేన జెండాలు కట్టుకొని భీమవరం, నరసాపురం, అంతర్వేది, అప్పన్నపల్లి, అమలాపురం, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ, అన్నవరం మీదుగా విజయనగరం చేరుకున్నట్లు తెలిపాడు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, నగర అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి బంగారు బాబు, కోండ్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌యాత్రికుడితో మాట్లాడుతున్న అశోక్

వైసిపి విజయం ఖాయం : జెడ్‌పి చైర్మన్

బొబ్బిలి: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 23న బొబ్బిలిలో జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్రను జయప్రదం చేయాలని వైసిపి కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్నారు. ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గాన్ని వైసిపి హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి ఐక్యంగా పని చేయాలని కోరారు. సమావేశంలో ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

టిడిపి విస్తృత స్థాయి సమావేశం

కొత్తవలస: టిడిపి మండల అధ్యక్షులు గొరపల్లి రాము ఆధ్వర్యంలో మండల స్థాయి టిడిపి విస్తృత స్థాయి సమావేశం బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసికువెళ్లాలన్నారు. కొత్తగా వచ్చిన ఓటర్ జాబితాను పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో టిడిపి విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బాలకృష్ణ, జగ్గారావు, నాయకులు వల్లపు ఈశ్వరరావు, బోనీ తిరుపతిరవు, కర్రీ సూర్య నూకరాజు, గుమ్మడి కోటి, బి. శెట్టి ప్రసాద్, కంచిపాటు వేణు, వీర్రాజు, చిన్నిలు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నెల్లిమర్ల: అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఎమ్మెల్సీ డాక్టర్ పి. సురేష్ బాబు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం మొయిద విజయరాంపురంలో అందించారు. టెక్కలి గ్రామానికి చెందిన మొయిద స్వాతికి రూ.లక్ష, పూతిక పేట గ్రామానికి చెందిన సీల సత్యానారాయణకు రూ.85వేలు, జరజాపు పేట గ్రామానికి చెందిన ఆల్తి సీతమ్మకు రూ.1.30లక్షలు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కజొన్నపై అవగాహన

గజపతినగరం: రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఏరువాక కేంద్రం, వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం సంయుక్తంగా రబీ కాలంలో మొక్కజొన్న అపరాలు మిశ్రమ వ్యవసాయం పైన పిడిశీల, సీతారాంపురం గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె తేజేశ్వర రావు మాట్లాడుతూ వరి మాగానుల్లో చల్లుతున్న అపరాలు పెసలు, మినుములు చల్లే ముందు విత్తన శుద్ధి ఇమిడాక్లోఫ్రిడ్ 5 గ్రాములు అనే మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. వరి తరువాత నేరుగా మొక్కజొన్న రైతులు విత్తనాన్ని ఫోర్ టెన్డేడియో అనే మందు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతన్న గోపి, పిడిశీల గ్రామ రైతులు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, సురేష్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ పారదర్శకంగా జరగాలి

రామభద్రపురం: ఖరీఫ్ ధాన్యం సేకరణ పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎఒ వెంకటయ్య ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ యంత్రాంగం ద్వార ధాన్యం కొనుగోలు చేయవలసిన వివిధ శాఖల బాధ్యులతో నిర్వహించిన సమావేశంలో ఎఒ మాట్లాడారు. రైతులకు ప్రభుత్వ మద్దతు దర లభించేలా చూడాలని దళారీ వ్యవస్థ లేకుండా రైతాంగానికి సకాలంలో బిల్లులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో పిఎసిఎస్ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'పై అవగాహన

శృంగవరపుకోట: పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలపై సచివాలయం ఉద్యోగులకు జిల్లా స్పోర్ట్స్ సిఇఒ బి. రామ్ గోపాల్ బుధవారం అవగాహన కల్పించారు. ఆడుదాం ఆంధ్రలో ఉండే వాలీబాల్, కోకో, బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్ లపై అవగాహన కల్పించి ప్రతి సచివాలయంలో ఈ ఐదు క్రీడలు నిర్వహించి ఇందులో గెలుపొందిన క్రీడాకారులు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. సచివాలయం సిబ్బందికి ఎస్‌కోట మండల క్రీడా కోఆర్డినేటర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు జి లక్ష్మణరావు నియమ నిబంధనల గురించి వివరించారు.

తాగునీటి వృథాను అరికట్టిన సిబ్బంది

రేగిడి: మండలంలోని కొమిరిలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి కేశవరావు తాగునీటి వృథాను అరికట్టారు. ఈ నెల 13న కొమిరిలో తాగునీరు వృథా అనే ప్రజాశక్తిలో వెలువడిన కథనానికి ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ శ్రీచరణ్ స్పందించారు. తక్షణమే తాగు నీటి వృథాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఫోన్లో పంచాయతీ కార్యదర్శి కేశవరావుకు ఆదేశించారు. దీంతో బుధవారం తాగునీటి వృథాను అరికట్టేందుకు కొళాయిలకు ట్యాప్‌లు వేశారు.

శివాలయాల కమిటీ అప్రమత్తం కావాలి

రేగిడి: మండలంలోని సంకిలి, ఖండ్యాం గ్రామ నాగావళి నది పరివాహక శివాలయాల భక్తులు స్నానాలు ఆచరించడం పట్ల కమిటీ అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు నాగావళి నదులకు స్నానామాచరించడానికి రానున్నారని లోతు ప్రాంతాల్లో స్నానాలు చేయకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్

పూసపాటిరేగ : రానున్న సంవత్సరానికి సంబంధించి అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ ప్రవేశపెట్టామని ఎంపిపి మహంతి కళ్యాణి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన 2023-24 సంబంధించి సవరణ బడ్జెట్, 2025 కు సంబంధించి అంచనా బడ్జెట్ పరిశీలన, ఆమోదం కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ కాఫీలను చదివి సభ్యులందరికి వినిపించారు. వివరాలన్నీ చదివి వినిపించడంతో సభ్యులంతా ఆమోదం తెలిపారు. సమావేశంలో వైఎస్ ఎంపిపిలు అల్లాడ రమేష్, ఎన్. సత్యనారాయణ రాజు, ఎంపిటిసిలు పిన్నింటి నిర్మలా, పతివాడ తమ్మునాయుడు, పంచాయతీ అధికారి డి. శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నుజ్జయిన లారీ

లక్కవరపుకోట: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అధిక బూడిద లోడుతో వస్తున్న లారీ నుజ్జునుజ్జయింది. దీంతో లారీ రోడ్డుకు అడ్డంగా నిలవడంతో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం కోసం విశాఖ జిల్లా లంకెలపాలెం సమీప ఎన్‌టిపిసి పరిశ్రమ నుండి తామరాపల్లి చేరేందుకు అధిక బూడిద లోడుతో రెండు లారీలు బయలుదేరాయి. ముందుగా చేరుకున్న లారీ డ్రైవర్ విశ్రాంతి కోసం సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం సమీప రోడ్డు పక్కన లారీని నిలిపివేసి బయట విశ్రాంతి తీసుకుంటున్నాడు. తెల్లవారి జామున 3 గంటల సమయంలో అదే లోడుతో వస్తున్న మరో లారీ ఆగి ఉన్న లారీని నిద్రమత్తులో వెనుక నుండి ఢీకొంది. ఈ ఘటనలో ఢీ కొట్టిన లారీ ముందు భాగం లుజ్జునుజ్జయింది. ఢీ కొట్టిన లారీ డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు తగలపోగా ఆ లారీకి క్లీనర్ లేనందు వల్ల పెద్ద ప్రమాదమే తప్పిందని చూపర్లు చెబుతున్నారు. ప్రమాదానికి గురైన లారీని మూడు జెసిబిల సహాయంతో పక్కకు నెట్టారు. స్థానిక ఎస్‌ఐ ఎం ముకుందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపితోనే ప్రతి ఇంటికీ సంక్షేమం

బొండపల్లి : ప్రతి ఇంటికీ సంక్షేమం వైసిపితోనే సాధ్యమని ఎంపిపి చల్ల చలం నాయుడు, జెడ్‌పిటిసి రాపాక సూర్య ప్రకాశ రావు అన్నారు. బుధవారం మండలంలోని దేవుపల్లి సచివాలయ ఆవరణంలో ఇంచార్జ్ ఎంపిడిఒ సిహెచ్. సుగుణాకర్‌రావు అధ్యక్షతన ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు కావలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకం అందిచాలానే ధ్యేయంతో ప్రభుత్వం నవరత్నాలను అమలు చేస్తుందన్నారు. అనంతరం బజారు జంక్షన్‌లో వైసిపి జెండాను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు బొద్దల చిన్నం నాయుడు, ఎంఇఒ -2 వెంకటరమణ, పిఎసియస్ అధ్యక్షులు గొల్లు సతీష్ కుమార్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు తాళ్ళపూడి కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న గోరు ముద్దలో నాణ్యత పెంచాలి

వంగర: విద్యార్థులకు పెడుతున్న జగనన్న గోరుముద్దలలో నాణ్యత పెంచాలని ఎంపిపి ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ అన్నారు. బుధవారం ఆయన ఎంపిడిఒ హనుమంతు శశిభూషణరావుతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి జగనన్న గోరుముద్దను పరిశీలించారు. ముందుగా రికార్డులు తనిఖీ చేశారు. వంటకాలలో నాణ్యత పెంచాలని హెచ్చరించారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు : ఎంపి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మండలంలోని ఒమ్మి గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు గ్రామంలో పర్యటించి సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని గతంలో ఏ ప్రభుత్వాలు చేయని సంక్షేమ పథకాలు, అభివృధి చేసి చూపించారని కొనియాడారు. కాబట్టి మరోసారి వైసిపికి మద్దతు పలికి మరింత అభవృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబళ్ల సుధారాణి, జడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనుమల్లు వెంకట రమణ, వైస్ ఎంపిపిలు సారికి వైకుంఠం నాయుడు, పతివాడ సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఇఒపిఆర్‌డి కె. సింహాద్రి, తహసీల్దార్ పి.ధర్మరాజు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువచేయడంతో పాటు, ప్రభుత్వ పాలనను ప్రజల ఇంటిముందుకే తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని పిన్నవలస గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయ, కోడూరు-2 సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మాదిరిగా మండల కేంద్రాలకు తిరిగే పనిలేకుండా తమ గ్రామంలోనే ప్రభుత్వం అందించే అనేక రకాల సేవలు వినియోగించుకునేలా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ రూపొందించిందన్నారు. అనంతరం కోడూరు పంచాయతీ రామచంద్రపురం గడప గడప కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, జెడ్‌పిటిసి పెద్దింటి రామారావు, సర్పంచ్ జ్యోతి, డిఇ అప్పారావు, నాయకులు, రెడ్డి కృష్ణ, మరిపి శంకర్ రావు, తెంటు మధు సూదన్, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : మాట్లాడుతున్న ఎంపి బెల్లాన చంద్రశేఖర్

హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభం

బొబ్బిలిరూరల్ : మండలంలోని యం.బూర్జవలస, నారాయణప్ప వలస గ్రామాలలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే అప్పలనాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మీ, వేణుగోపాలనాయుడు, జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, ఎంపిటిసిలు గుణుపురు దేవి, గొర్లి తిరుపతి, సర్పంచ్ జాగరపు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

భోగాపురం: మండలంలోని పోలిపల్లిలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు బుధవారం అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయన చెత్త సంపద కేంద్రం ప్రహరీ గోడ, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. సచివాలయంలో వివిధ పథకాలకు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపిడిఒ అప్పలనాయుడు, సర్పంచ్ కర్రోతు వెంకటరమణ, సచివాలయ కన్వీనర్ పతివాడ రామకృష్ణ, నాయకులు కర్రోతు శ్రీనివాసరావు, బంగార్రాజు, పాల్గొన్నారు. **వేపాడ:** మండలంలోని రామస్వామి పేట గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలు డిజిటల్ బోర్డును ఎంపిపి డి. సత్యవంతుడు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సర్పంచ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, వైసిపి మండల అధ్యక్షులు జగ్గుబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎన్ వెంకట్రావు, నాయకులు దుల్ల మహేష్, సోంపురం సర్పంచ్ గంగరాజు, పంచాయతీ విస్తరణ అధికారి ఉమా పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ' బాండ్లు పంపిణీ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మండలంలోని సీతారాముని పేటలో టిడిపి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు, ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు గ్రామంలో ఇంటింటికి తిరిగి భవిష్యత్ గ్యారెంటీ బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రాన చక్రి, నాయకులు గొర్లె శ్రీనివాసరావు, నాయకులు దనాన శ్రీరాములు, అట్టాడ పైడిరాజు, దనాన పైడిరాజు, తాళ్లపూడి రామకృష్ణ, లెంక తాత, నేతేటి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

బొండపల్లి: 2024 ఎన్నికలలో చంద్రబాబును ఎన్నుకోవడం ద్వారానే రాష్ట్రం బాగు పడుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. బుధవారం మండల సముదాయం వద్ద వివిధ వర్గానికి చెందిన వారికి టిడిపి మినీ మేనిఫెస్టో పై కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు పూర్తిగా అదోగతిపాలు అయ్యాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. **భోగాపురం:** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని రామచంద్ర పేట గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దుర్మార్గమైన ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలన్నారు. ఇంత కష్టపూరితమైన పాలన రాష్ట్ర ప్రజలు ఎప్పుడు చూసి ఉండరన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ, ఉపాధ్యక్షులు కోలా రామసూరి, ఎంపిటిసి దువ్వు కొత్తయ్య, నాయకులు, బూత్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: టిడిపి అధికారంలోకి రాగానే ఇంటింటికి సురక్షిత తాగునీటి కొళాయిలను వేయిస్తామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరి హక్కు అని కానీ రాష్ట్రంలో ఈ హక్కును కూడా కాలరాసే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. చాలా ప్రాంతాల్లో కొళాయి కనెక్షన్లు లేవని కనెక్షన్లు ఉన్న చోట కూడా నీళ్లు రావడం లేదని విమర్శించారు. చాలా గ్రామాల్లో తాగు నీరు కోసం మహిళలు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావని గుక్కెడు తాగునీళ్ల కోసం పనులన్నీ మానుకుని మైళ్ల దూరం వెళ్లాల్సి వస్తోందని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్ వేస్తామని అన్నారు.

అధికారులు పాల్గొంటే కోర్టును ఆశ్రయిస్తాం

ప్రజాశక్తి- బొబ్బిలి

రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలనే వైసిపి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొంటే కోర్టును ఆశ్రయిస్తామని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బేబినాయన అన్నారు. కోటలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి నిర్వహిస్తున్న వైసిపి కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలను నాశనం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోవడంతో యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాలు వినియోగం, మహిళలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. మౌలిక సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వైసిపి స్వలాభం కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితిని చూస్తే రాష్ట్రం పరువు పోతుందన్నారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొనే ప్రభుత్వ అధికారులు నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. వైసిపి శాశ్వతంగా అధికారంలో ఉండదన్న విషయాన్ని అధికారులు గమనించాలన్నారు. వైసిపి ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు పాల్గొంటే ఫోటోలు, వీడియోలు తీయాలని టిడిపి, జనసేన కార్యకర్తలకు సూచించారు. అమ్మిగారి కోనేరుగట్టు వద్ద 8 ఇళ్ల తొలగించి సుందరీకరణ చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ స్థలంలో వైసిపి జెండా దిమ్మలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటన్నారు. వైసిపికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఆయనతో టిడిపి పట్టణ అద్యక్షులు రాంబార్కి శరత్ ఉన్నారు.

అభివృద్ధికి దిక్సూచి జగన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కొత్తవలస

అభివృద్ధి, సంక్షేమానికి జగన్మోహన్‌రెడ్డి దిక్సూచిలా వ్యవహరించి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తవలస -4 సచివాలయం పరిధిలో పల్లెనిద్ర చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి రోడ్డు పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్లో రోడ్డుపైన నిల్చుని అతి సామాన్యుడిలా అల్పాహారం సేవించారు. పక్కనే ఉన్న బార్బర్ షాప్ యజమానితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, వైసిపి మండల అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, స్థానిక సర్పంచ్ రామస్వామి, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, వైస్ ఎంపిపి కర్రి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు మేలాస్త్రి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని వల్లంపూడిలో మంగళవారం రాత్రి పల్లె నిద్ర అనంతరం బుధవారం ఉదయం అల్పాహారం తీసుకుని ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో అందజేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి సత్యవంతుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎన్ వెంకట్రావు, డీలర్ ఈశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షలు ఎం. జగ్గు బాబు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో చదవాలి : కేసలి

మెంటాడ: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ డాక్టర్ కేసరి అప్పారావు అన్నారు. బుధవారం గుర్ల తమ్మిరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాయుడు ఎగ్జామ్స్ వారియర్స్ ద్వారా నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మానవ నైతిక విలువలు పెంపొందించి, ఉన్నత ఆశయాలతో విద్యనభ్యసించాలన్నారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.

సిపి ఆక్వా అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని సిపి ఆక్వా పరిశ్రమ అక్రమ లాకవుట్‌ను వెంటనే ఎత్తేయాలని మైలాన్ కాంట్రాక్ట వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నల్ల అప్పలరాజుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. కొంతమంది కార్మికులు, యాజమాన్యం మధ్య తలెత్తిన వాగ్వివాదం కారణంగా నెల రోజులుగా సిపి ఆక్వా పరిశ్రమ అక్రమ లాకవుట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపద్యంలో అక్రమ లాకవుట్‌ను ఎత్తివేయాలని పలుమార్లు జిల్లా, మండల అధికార్లుకు కార్మికులు వినతిలు ఇచ్చారు. అయితే సుమారుగా నెల రోజులు అవుతున్నా సమస్య కొలిక్కి రాకపోవడంతో బుధవారం మండలంలోని గైతులు చోడవరంలో కార్మికులు సమావేశం ఏర్పాటు చేసి పలువురు ప్రజా ప్రతినిధులును ఆహ్వానించారు. మమ్మల్ని అక్రమంగా తొలగించే ప్రయత్నం జరుగుతొందని, మీరంతా మాకు సహకారం అందించాలని కార్మికులు ప్రజా ప్రతినిధులను కోరారు. దానికి ప్రజా ప్రతినిధులంతా సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వారంతా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని సమస్యను రెవెన్యూ అధికార్లుకు వివరించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ పరిశ్రమలో ఏదైతే సమస్య ఉందో దాన్ని పరిష్కరించేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉన్నా కాంట్రాక్టర్లు దాన్ని పక్కతోవ పట్టిస్తున్నారన్నారు. డిసిఎల్ సమావేశానికి యాజమాన్యాన్ని రానివ్వకుండా కాంట్రాక్టర్‌లు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎంతమంది కార్మికులను ఆపామో అందరిని తీసుకుంటామని యాజమాన్యం మాకు మాట ఇచ్చిందన్నారు. తరువాత కాంట్రాక్టర్లు కలసి యాజమాన్యానికి రహస్యంగా మద్దతు తెలపడంతో సమస్య జటిలమవుతొందన్నారు. ఇప్పటికే కార్మికులు ఆవేదనకు గురవుతున్నారన్నారు. వెంటనే సమస్య పరిష్కరించకపోతే లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చే అవకాశం ఉందని వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. చోడమ్మ అగ్రహారం ఎంపిటిసి ఎన్. సత్యనారాయణ రాజు కార్మికులకు సహకారం అందించకుండా యాజమాన్యం కొమ్ముకాస్తున్నారంటూ కార్మికులు ఆరోపించారు. సమస్య పరిష్కారం కోసం తాను కృషి చేస్తున్నానని, సత్యనారాయణ రాజు కార్మికులుకు వివరించారు. సమావేశంలో పూసపాటిరేగ, చోడమ్మ అగ్రహారం సర్పంచులు టొంపల సీతారాం, కొత్తకోట శ్రీరాములు, కనిమెట్ట సర్పంచ్ భర్త గోవింద, సాంతాటి శ్రీనువాసరావు, జలపాల శ్రీను, పల్ల సత్యం, తదితర కార్మికులు పాల్గొన్నారు

ఔషధాల తయారీలో బయోవియో కీలక పాత్ర

నెల్లిమర్ల: ఔషధాల తయారీలో బయోవియో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తొందని సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డిఎన్.రావు అన్నారు. బుధవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన న్యూ డ్రగ్ అండ్ మెటీరియల్ డిస్కవరీ యూజింగ్ బయోవియా డిస్కవరి అండ్ మెటీరియల్ స్టుడియో అనే జాతీయ స్థాయి కార్యశాలలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఇదే టెక్నాలజీని ఉపయోగించి వాక్సిన్‌లను తయారు చేశారన్నారు. కార్యక్రమంలో ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు జాతీయ పరిశోధన అభివృద్ధి సంస్థ హెడ్ బిజయ్ కుమార్ సాహు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డసాల్ట్ రజిత్, డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్ ఆచార్యులు, డాక్టర్ పౌలమి సిల్, ఆంధ్రప్రదేశ్, భువనేశ్వర్, రాయగడ, బోలాంగీర్, పర్లాకిమిడి, నర్సారావుపేట, సీతం ఇంజనీరింగ్ కళాశాల, సెయింట్ ఆన్స్ ఫార్మా, భాస్కర్ ఫార్మా, పలు ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ వైసిపి అధికారంలోకి రావాలని కోరుకుంటూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఎస్.కోట నుంచి తిరుపతికి పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. బుధవారం అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో సాగిన

పాదయాత్రలో విజయనగరం మండ లం గుంకలాం సర్పంచ్ కునుకు నాగరాజు, వైస్ సర్పంచ్ కునుకు కృష్ణవేణి, ఎల్లయ్య దంపతులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి, విజయనగరం రూరల్

మీరైనా పట్టించుకోండి

మెంటాడ: 'తిరగని చోటు లేదు.. ఎక్కని మెట్టు లేదు.. మీరైనా మాకు న్యాయం చేస్తారని వచ్చాం.. మా గోడు వెళ్లబోసుకుంటున్నాం.. మీరైనా మాకు న్యాయం చేయండి'..అని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డివిజి శంకర రావు ఎదుట ఆంద్ర, లోతుగెడ్డ గిరిజనులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. బుధవారం ఆంద్ర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు పలువురు గిరిజనలు తాము పడుతున్న కష్టాలను వివరించారు. గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, ప్రభుత్వం గిరిజనులకు ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆయనకు తమ సమస్యలు చెప్పుకున్నారు. మండలంలో సుమారు వెయ్యి కుటుంబాలు 30 ఏళ్లుగా పోడు భూములు సాగు చేసుకుంటున్నారన్నారు. కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధులను, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులను కలిసి సాగు పట్టాలు ఇవ్వాలని ప్రాధేయపడినా ఫలితం లేదని చెప్పారు. రోడ్డులు, తాగునీరు విద్యుత్ సౌకర్యాలు లేని గిరిజన గ్రామాలు వున్నాయని, వాటికి మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని డివిజి శంకరరావు హామీ ఇచ్చారు.

బహిరంగ ప్రకటన

నేను, బలిజేపల్లి శ్రీనివాస గోదావరి రాజు, S/o. లేటు రామచంద్ర మూర్తి మరియు నా సోదరి బలిజేపల్లి సాయి నాగలక్ష్మి కామేశ్వరి, D/o. లేట్ రామచంద్రమూర్తి, Door No.23-7-3, వెళుటూరివారి వీధి, రెవెన్యూ వార్డ్ No. 23, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, విజయనగరం జిల్లా, అను మేము ఇందుమూలముగా ఎల్లరకు తెలియజేయునది ఏమనగా:

మా తండ్రిగారైన బలిజేపల్లి రామచంద్రమూర్తి, S/o. లేట్ గోదావరిరాజు గారు వారసత్వముగా మరియు రిజిస్టర్ డాక్యుమెంట్ల ద్వారా Door No.23-7-3 గా గలిగిన, వెళుటూరివారి వీధి లో గల, రెవెన్యూ వార్డ్ No.23లో గల, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, విజయనగరం జిల్లా గల ఇంటిని మరియు ఇతర ఆస్తులను పొంది యున్నారు. మా తండ్రి గారు, మా తల్లి గారైన భానుమతి గార్ల మరణానంతరము వారికి క్లాస్-1 వారసులుగా సదరు ఇల్లు ఇతర ఆస్తులు మాకు వారసత్వముగా పూర్తి హక్కులతో దఖలు పడినవి. ప్రస్తుతము సదరు విజయనగరంలో వెళుటూరివారి వీధిలో Door No.23-7-3గా గలిగిన ఇంటికి, ఇంటిపన్ను మరియు నీటి పన్ను నా పేరున మార్పు చేయుటకు కమిషనర్, విజయనగరం మునిసిపల్ కార్పొరేషన్ వారికి దరఖాస్తు చేసియున్నాను. ఇందునిమిత్తమై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడురోజులలో నాకు లిఖితముగా తెలుపగలరు. లేనియెడల నా పేరున చేయు సదరు మార్పు లకు ఎవరికినీ ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి తదుపరి చర్యలు తీసుకొనగల వారము, అని ఈ ప్రకటన మూలముగా యావన్మందికి తెలియజేయడ మైనది.

నా చిరునామా: బలిజేపల్లి శ్రీనివాస గోదావరి రాజు, S/o. లేటు రామచంద్ర మూర్తి, Door No.23-7-3, వెళుటూరివారి వీధి, విజయనగరం జిల్లా విజయనగరం పట్టణం, విజయనగరం జిల్లా.

కె కామేశ్వర రావు, న్యాయవాది
కూరెళ్ల వారి వీధి, విజయనగరం

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
H.M.O.P. No. 51/2023

Between:
Sri.Maddu Lakshmana Rao.......Petitioner.
And:
Smt. Maddu Punyavathi @ Pooja .....Respondent.

To
Smt.Maddu Punyavathi @ Pooja, W/o Lakshmana Rao, R/o House No. 23, Mahalakshmi Nagar, Vizianagaram, presently residing at C/o Reddi Ramu Naidu, China Thadivada village, Denkada Mandal, Vizianagaram District.

NOTICE

Please take notice that the above petition filed by the Petitioner for grant of divorce and for other reliefs against the respondent i.e., against you. The original petition stands posted to **dt.19-12-2023** for your appearance either in person or through an advocate duly authorised by you at **10:30 A. M.** before the above said Honourable Court, failing which the original. petition will be decided in your absence basing on the material available on the record.

(BY ORDER)

Adurti Vasudev,
Advocate for the Petitioner.
Vizianagaram.Cell :9440193734

Vizianagaram.
Date:13-11-2023.

IN THE HONOURABLE COURT OF THE : FAMILY JUDGE AT VIZIANAGARAM
F.C.O..97/2021

Between:
Indupuri Gunna Raju ... Petitioner
And:
Indupuri (Chitturi) Lakshmi Kumari ...Respondent

To
RESPONDENT:
Indupuri (Chitturi) Lakshmi Kumar, W/o. Indupuri Gunna Raju, Hindu, aged about 48 years, residing at Near Venugopala Swamy Temple, Agraharam Veedhi, Bobbili, Vizianagaram District.

NOTICE

Please, take notice that the above named petitioner filed the above case against the respondent for grant of decree of divorce by dissolving the marriage dated 09-10-2013 and the same was posted to **29-11-2023** for your appearance either in person or by an authorized representative at **10.30 A.M.**before the Honourable Family Judge Court at Vizianagaram, failing which the matter will be decided in your absence.

(As per the order of the Honourable Family Judge Court at Vizianagaram)

Sri CHITTELLA RAVI
Advocate, Flat No.202, 2nd Floor
New Vinayaka Residency,
MIG-166/12, Sector-12
M.V.P. Colony, Visakhapatnam-17
Cell No.8985370787
Cell No.7569071237

FACOR ALLOYS LIMITED

Regd. Office : Shreeramnagar - 535 101, Garividi, Dist. Vizianagaram (A.P.) CIN: L27101AP2004PLC043252
WEBSITE : www.facoralloys.in **PHONE :** +91 8952 282029 **FAX :** +91 8952 282188 **E-MAIL :** facoralloys@falgroup.in

STATEMENT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER, 2023

(₹ in Lakhs)

SR. NO.	PARTICULARS	STANDALONE						CONSOLIDATED					
		Quarter Ended			Half Year Ended		Year Ended	Quarter Ended			Half Year Ended		Year Ended
		30th September 2023	30th June 2023	30th September 2022	30th September 2023	30th September 2022	31th March 2023	30th September 2023	30th June 2023	30th September 2022	30th September 2023	30th September 2022	31th March 2023
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	Total Income from operations	4,810.89	9,816.50	6,915.46	14,627.39	13,109.62	32,098.81	4,810.89	9,816.50	6,915.46	14,627.39	13,109.62	32,098.81
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	(870.56)	(435.95)	(367.88)	(1,306.51)	(125.08)	262.57	(861.94)	(334.67)	(374.65)	(1,196.61)	(136.04)	290.29
3	Net Profit / (Loss) for the period before Tax, after Exceptional and / or Extraordinary items)	(877.30)	(1,194.97)	1,448.52	(2,072.27)	1,694.02	1,595.28	(195.40)	(1,093.69)	1,441.75	(1,289.09)	1,683.06	3.27
4	Net Profit/(Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items)	(666.31)	(895.30)	2,234.64	(1,561.61)	2,430.13	2,288.12	15.59	(794.02)	2,227.87	(778.43)	2,419.17	696.11
5	Total Comprehensive Income for the period [comprising Profit/ (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(662.63)	(891.62)	2,233.40	(1,554.25)	2,427.63	2,378.51	(776.39)	(790.34)	2,306.15	(1,566.73)	2,496.19	1,636.81
6	Equity Share Capital	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48	1,955.48
7	Other Equity (excluding Revaluation Reserve) #	–	–	–	–	–	–	–	–	–	–	–	–
8	Earnings per share (before extraordinary items) (of ₹ 1/- each) (not annualised) :												
	(a) Basic	(0.34)	(0.46)	1.14	(0.80)	1.24	1.17	(0.02)	(0.41)	1.14	(0.44)	1.24	0.43
	(b) Diluted	(0.34)	(0.46)	1.14	(0.80)	1.24	1.17	(0.02)	(0.41)	1.14	(0.44)	1.24	0.43

Other Equity (excluding Revaluation Reserve) for the year ended 31st March, 2023 is ₹ 16,893.07 lakhs for standalone and ₹ 16,940.01 lakhs for consolidated result.

Notes:
1 The above is an extract of the detailed format of Quarterly and Half Yearly Financial Results filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulation, 2015. The full format of the Quarterly and Half Yearl Ended Financial Results are available on the website of Stock Exchange at **www.bseindia.com** and on the Company's website **www.facoralloys.in**.
2 Previous period figures are regrouped/rearranged wherever necessary to facilitate comparison.

Place : New Delhi
Date : 14th November, 2023

For FACOR ALLOYS LIMITED,
R. K. SARAF
CHAIRMAN & MANAGING DIRECTOR
(DIN : 00006102)